


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 27 ఏప్రిల్ 2025 : పేజీలు 8


# నిప్పుల కొలిమి



## ఎండలు బాబోయ్ ఎండలు..!
## మధ్యాహ్నం నిప్పుల కొలమి ..
## రాత్రి వేల ఉక్క పోత
## భానుడి భగభగ
## ఉక్కపోతతో ఉడుకుతున్న ప్రజలు
## సాయంత్రం 5 గంటల వరకు తగ్గని ఎండవేడిమి
## 44డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు



నిర్మానుష్యమైన దువ్వూరు జాతీయ రహదారి



దువ్వూరులో బోసిపోయిన రహదారులు

**ఖాజీపేట / దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఎండలు భగ్గు మంటున్నాయి. ఎండల తీవ్రతకు జిల్లాలోని ఖాజీపేట, దువ్వూరు మండలవాసులు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు చేరువకావడంతో ఎండ వేడిమి అంతకు అంతా పెరుగుతోంది. రాత్రి సమయాల్లో ఉక్కపోతతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కసారిగా పెరిగిన ఉష్ణోగ్రతలు పలు చోట్ల 43,45, డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ఉదయం నిప్పుల కొలిమి రాత్రిళ్లు ఉక్కపోత అన్నట్లుగా వాతావరణ మారిపోయింది. శనివారం పగటి ఉష్ణోగ్రత 43 డిగ్రీల వరకు నమోదైంది. దీంతో పగలు సెగలు కక్కుతున్న సూర్యుడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల మిగతా 2పేజీలో

## బ్రహ్మోత్సవాలలో వేడుకగా
# ధ్వజారోహణం

### ధ్వజ స్తంభాలపై.. నంది గరుడ ధ్వజ పటం ఆవిష్కరణ
### విశ్వక సేన ఆరాధన బేరి పూజ..



**వల్లూరు మేజర్‌న్యూస్:** పుష్పగిరిలోని శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీకారంగా శనివారం ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు, వార్షిక బ్రహ్మోత్సవాలకు సకల దేవత మూర్తులను, అష్టదిక్పాలకులు భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వ గణాలకు ఆహ్వానించే కార్యక్రమమే ధ్వజారోహణం ముందుగా ఉదయం శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో మూల విరాట్యులకు ప్రత్యేక అలంకరణ పూజల అనంతరం విశ్వక సేన ఆరాధన యాగశాల ధ్వజస్తంభం వద్ద నిర్వహించే పూజకార్యక్రమాల మిగతా 2పేజీలో

## చోరీ కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్ 8లో

## వెలిదండ్ల గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి



..వార్త 2 పేజీలో

## రోడ్డు భద్రతపై విస్తృతంగా
# అవగాహన



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ ..మిగతా 2పేజీలో

## పాకిస్తానీల సార్క్
# వీసాల రద్దుకు

### జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్** భారత ప్రభుత్వ హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు.. ఈ నెల 27వ తేదీ నుండి భారతదేశంలో పాకిస్తానీయుల కోసం జారీ చేసిన సార్క్ వీసాలను రద్దు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24న భారత హోమ్ మంత్రిత్వ శాఖ కార్యాలయ మెమోరాండం సూచనలు మేరకు, ఫారినర్స్ యాక్ట్, 1946లోని సెక్షన్ 3(1) లోని అధికారాలను ఖచ్చితంగా అమలు చేస్తూ.. పాకిస్థానీ పౌరులకు తక్షణమే వీసా ..మిగతా 2పేజీలో

## పెహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో..
# హై అలెర్ట్



### బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బృందాల తనిఖీలు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్** పెహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ జిల్లాలో హై అలెర్ట్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జన సమ్మర్ధ ప్రాంతాలలో అనుమానితులు, వారి లగేజీలను, పార్శిళ్లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ముఖ్య రహదారులు.. మిగతా 3పేజీలో

# నిప్పుల కొలిమి ..

(మొదటి పేజి తరువాయి)

నుండి సూర్యుడు భగభగ అంటూ వస్తుండడంతో రైతన్నలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తెల్లవారుజామున ఐదు గంటలకే సేద్యం చేయుటకు పొలాల్లోకి వెళితే 9 గంటలకే ఇంటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతన్నలంటున్నారు. తొమ్మిది కే ఎద్దులు వెళ్లాలంటే ఎండ వేడిమి కి తట్టుకోలేక బుస పెడుతూ నిలబడి పోతున్నాయని రైతన్నలంటున్నారు.ఎండవేడిమితో ఇంటిలో ఉండలేక చెట్ల కింద కూర్చున్నా కూడా వడ గాలులకు తట్టుకోలేకున్నామని ప్రజలు అంటున్నారు. ఎండ తీవ్రత పెరిగిపోతుండడంతో బయటికి ప్రజలు రావాలంటే వడదెబ్బలు ఎక్కడ తగులుతాయో అని జంకుతున్నారు. అత్యవసరమైతేనే మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు వస్తున్నారే కానీ 9 ,10 గంటల కల్లా పట్టణాలలో పనులు చూసుకుని ఇంటికి చేరుకొని, ఫ్యాన్ల కింద సేద తీర్చుకుంటున్నారు. గత ఐదు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతున్నాయి. ఎండలు ఇలా ఉండగా రాత్రి ఉష్ణోగ్రతలు ఏమాత్రం తగ్గలేదు. వేడి గాలులుగా వీస్తున్నాయి. తెల్లవారుజామున మూడుగంటల పైనుండి చల్లగాలులు వీస్తున్నాయి. ప్రజలు సాయంత్రం ఐదు గంటల పైన ఇంటి నుంచి బయటకు వచ్చి కనిపిస్తున్నారే తప్ప మధ్యాహ్నం పూట మండల కేంద్రమైన దువ్వూరులో బజార్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వ్యాపారులకు వ్యాపారాలు లేక లబోధిబో మంటున్నారు. ఈ ఎండ వేడికి ఇళ్లలోని ఫ్యాన్లు, కూలర్లు, ఎండ వేడి నుండి ఉపశమనం ఇవ్వడం లేదు. సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు అధికం ఉష్ణోగ్రత కావడంతో రాత్రి వేళ ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రివేళ ఉక్కపోతకు తట్టుకోలేక మిద్దెలపై పడుకుంటున్నారు. పట్టణాల కన్నా పల్లె ప్రాంతాలలోనే ఎండ వేడిమి నుండి కొంచెం ఉపశమనం కలుగుతుంది. అని అంటుంటారు పెద్దలు. కానీ పల్లెలు కూడా చెట్లు లేకుండా చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎండ వేడిమి ఎక్కువగా ఉంది అని గ్రామీణ ప్రాంత పెద్దలు చెబుతున్నారు.ఎందుకంటే పల్లె ప్రాంతాలలో చెట్లు ఎక్కువగా ఉండడం ఒకప్పటి విషయం .ప్రస్తుత పరిస్థితుల్లో ఇండ్ల వద్ద ఉన్న చెట్లను నరికి వేయడంతో ఇండ్లకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంత ఊర్లో చెట్లు ఉండి ప్రజలు అక్కడ కూర్చొని సేద తీర్చుకుంటున్నారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న గ్రామాలలో బస్సులు, లారీలు, జీపులు, ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉండటంతో వాటి నుండే వచ్చే పొగ కాలుష్యంగా మారడం ఈ ఎండ వేములకు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కి గురువుతున్నారు. ఈ ఎండల పరిస్థితి చూస్తూ ఉంటే మే నెల అంతా ఎక్కువ ఉండేటట్టు కనిపిస్తుందని చెప్పుకోవచ్చు .ఏది ఏమైనప్పటికీ ఎండకు ప్రజలు బయట తిరుగుకుండా ,ఎక్కువ శాతం నీటిని, కొబ్బరి బోండాలు, మజ్జిగ వంటి తీసుకుంటూ ఇంట్లోనే ఉండడం మంచిదని వైద్యునిపుణులు, అధికారులు చెప్తున్నారు.

## పాకిస్తానీల సార్క్ వీసాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

సేవలను రద్దు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన మెడికల్ వీసాలు, దీర్ఘకాలిక వీసాలు, దౌత్య, అధికారిక వీసాలు మినహా.. ప్రస్తుతం ఉన్న అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 27 ఏప్రిల్ 2025 నుండి తక్షణమే రద్దు చేయబడతాయన్నారు. అలాగే.. మెడికల్ వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, అందుకు సంబంధించి తిరిగి కొత్త వీసాలు కూడా జారీ చేయబడవని తెలిపారు. అలాగే.. ఈ ఆర్డర్ ప్రకారం భారత ప్రభుత్వం పాకిస్థానీ పౌరులకు జారీ చేయబడిన దీర్ఘకాలిక వీసాలు, దౌత్య అధికారిక వీసాలకు వర్తించదని తెలిపారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన వీసాల స్థితిపై స్పష్టత ఇవ్వబడిందన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇమ్మిగ్రేషన్ బ్యూరో వెబ్సైట్ ద్వారా ఈ ఆర్డరును విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా భారత ప్రభుత్వ ఆర్డర్ కు అనుగుణంగా జిల్లాలోని సంబందిత అధికారులు తగిన అవసరమైన చర్యలను తీసుకోవాలని జేసీ తెలిపారు.

# ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రవేట్ పాఠశాల నందు ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు బేబీ, సుహాసిని తెలిపారు.శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి పేద విద్యార్థులకు ఒకటవ తరగతిలో ప్రైవేటు, అన్ఎయిడెడ్ పాఠశాలలో 25% ఉచిత సీట్లు కేటాయింపులకు మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయని వారు తెలిపారు. అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులు మరియు దివ్యాంగులకు 5%, షెడ్యూ ల్ కులాలు 10% షెడ్యూల్ తెగలు 4%, బలహీనవర్గాలకి (బిసి, మైనారిటీ, ఓసి) చెందిన పిల్లలకు 6% సీట్లు ఉంటాయి. దరఖాస్తు చేసుకునేందుకు www.cse.gov.in వెబ్ సైట్లోగానీ మీ దగ్గరలోని సచివాలయం మీసేవ సెంటర్లు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం గాని సంప్రదించవచ్చునని వారు తెలిపారు , దరఖాస్తు చేసుకునేందుకు 28 నుండి మే 15. వరకు గడువు ఉందని కావున సంబంధిత వర్గాల వారు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా వారు తెలిపారు.

# వెలిదండ్ల గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో శనివారం మధ్యాహ్నం సమయంలో రైతు నలిపి రెడ్డి గారి మేఘనాథ్ రెడ్డి(43) తనకున్న చీని తోటలో మోటర్ ఆన్ చేయను వచ్చి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. అతని భార్య లక్ష్మి, వారికి ఒక, కుమారుడు కుమార్తె, వివరాల్లోకి వెళితే మేఘనాథ్ రెడ్డిది స్వగ్రామం, సింహాద్రిపురం మండలం, బిదనంచర్ల గ్రామం కాగా అతను వెలిదండ్ల గ్రామంలో పెళ్లి చేసుకుని అతను ఆ గ్రామంలోనే జీవనం కొనసాగిస్తున్నాడు. వెలిగండ్ల గ్రామంలోనే తన చీని తోటలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఈ సంఘటన వినగానే తీవ్ర దుఃఖ సముద్రంలోకి వెళ్లిపోయారు. ఎస్సై మధుసూదన్ రావు వారి సిబ్బంది కలిసి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు అన్నారు.

# వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**తొండూరు, మేజర్‌న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం తొండూరు మండలం ఇనగలూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఇనగలూరు గ్రామానికి చెందిన బొగ్గుల పెద్ద గంగిరెడ్డి (68) వ్యక్తిని ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అయన అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తొండూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కంప్యూటర్ భాషలతో ఉద్యోగ అవకాశాలు

### పైతాన్ నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ విద్యార్థులకు "పైథాన్‌లో ప్రోగ్రామింగ్ పై" ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంబీ ఏ శాఖ విభాగాధిపతి డాక్టర్ పి సరిత ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డా.ఎన్. నారాయణ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో అభివృద్ధి చెందుతున్న ట్రెండింగ్ ప్రోగ్రామింగ్ భాష 'పైతాన్' అన్నారు. విద్య, వైద్యం, హెల్త్ కేర్, బ్యాంకింగ్, మల్టీమీడియా, ఎంటర్టైన్మెంట్ రంగాలలో అన్ని రకాల సాఫ్ట్వేర్ల అభివృద్ధి చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధించిన అప్లికేషన్ సాఫ్ట్వేర్లు తయారు చేయాలంటే పైతాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ద్వారా సులువుగా తయారు చేయవచ్చున్నారు. ప్రింట్ అండ్ డెవలపర్, డెవలపర్, టెస్టర్ తదితర ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఏ రంగంలో అయినా అడుగిడడానికి పైతాన్ నేర్చుకోవడం విద్యార్థులకు అవసరమన్నారు. కంప్యూటర్లో కనీస జ్ఞానం ఉన్నవారు పైతాన్ ను నేర్చుకోవచ్చున్నారు. శిక్షణ సమన్వయ కర్త, ఎంబీఏ విభాగాధిపతి డా.పి.సరిత మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో వేడుకగా ధ్వజారోహణం

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం నందీశ్వరుని పటం ధ్వజస్తంభంపై ఎగరవేశారు, రాత్రి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో బేరి పూజ ధ్వజ స్తంభానికి దర్భలు కట్టి ప్రత్యేక పూజలు అనంతరం కొత్త వస్త్రంపై చిత్రీకరించిన గరుడ పతాకాన్ని ధ్వజస్తంభంపై గరుడ ధ్వజపటం ఎగరవేశారు, అనంతరం గరుడ ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు, ఈ ప్రసాదం తీసుకోవడం వల్ల సంతానం లేని వారికి సం తాన భాగ్యం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం ధ్వజారోహణం కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాలు పంచుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చకులు అఖిల్ స్వామి, శ్రీనివాసమూర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో షార్ట్ టర్మ్ ఇంటర్న్షిప్ పై అవగాహన కార్యక్రమం



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఈరోజు కోటిరెడ్డి ప్రభుత్వం మహిళా కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు నాలుగవ సెమిస్టర్ పరీక్షలు పూర్తి అయిన సందర్భంగా రెండు నెలల షార్ట్ టర్మ్ ఇంటర్ షిప్ క్లాసులకు హాజరు కావలసి ఉంటుంది. కావున ఇంటర్న్షిప్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది అని అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఇంటర్న్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. గురువి రెడ్డి విద్యార్థులకు ఇంటర్ షిప్ సంబంధించిన గైడ్ లైన్స్ ను వివరించడం జరిగినది. ఉన్నత కళాశాల విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు నాలుగో సెమిస్టర్ పూర్తయిన విద్యార్థులందరూ తప్పనిసరిగా షార్ట్ టర్మ్ంటన్షిప్ చేయవలసిన అవసరం ఉంది. ఇందులో భాగంగా ఈరోజు ఆర్ట్స్ విభాగము వారు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. బిఎ ఎకనామిక్స్ ,హిస్టరీ,పొలిటికల్ సైన్స్ చదువుతున్న విద్యార్థులకు ఇంటర్షిప్ సంబంధించిన అన్ని వివరాలను ఇంటర్షిప్ కోఆర్డినేటర్ మరియు అధ్యాపకులు వివరించడం జరిగినది. గుర్తింపు పొందిన సంస్థ నుండి ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని శిక్షణ పొందాలని శిక్షణ అనంతరము రిపోర్టును తయారుచేసి తమ మెంటార్లకు అందజేయవలసిన అవసరం ఉందని అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఇంటర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. గురువిరెడ్డి రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన

(మొదటి పేజి తరువాయి)

శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

### మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదు..

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

# లాడ్జీలలో విస్తృతంగా తనిఖీలు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జీలలో పోలీసులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీలలోని రిజిస్టర్‌ను పరిశీలించారు. లాడ్జీలలో అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

# ఎన్డీఏ ప్రభుత్వం కులగణన చేపట్టాలి

## బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

## బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్, ఏ, సత్తార్,సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ కారు ఆంజనేయులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ, వైయస్‌ఆర్సీపీ జిల్లా నాయకులు నాగరాజు, శివరాం, జనసేన నాయకులు జీవీ రమణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, వెంకట కృష్ణ యాదవ్, జాతీయ బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ రమణ, మహాజనరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘటి మనోహర్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు, రాయలసీమ ఉమెన్ రైట్స్ కన్వీనర్ జేవి రమణ, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సి ఆర్ వి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, లోక్ సత్తా పార్టీ దేవర శ్రీకృష్ణ, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి మనోజ్, నిరుద్యోజేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్, బ్లడ్ టు లివ్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టుబోగుల పవన్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యవంశం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీర భాస్కర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మణికుమార్ , మహిళా సంఘం నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ నాయకులు శివ, రసూల్, రాము, నవీన్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీ



కులాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్నారు దీనికి ప్రధాన కారణం ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులదే. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలను పావులుగా వాడుకొని, బీసీ ఓట్లు వేసుకునే దిశగా అడుగులు వేస్తూ సిట్ల కేటాయింపుల్లో దగా మోసం చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ అవకాశాలలో సమానత్వం కోసం బీసీలు ఐక్యంగా ఉద్యమానికి నడుం బిగించాలని తెలిపారు. 1930 నుండి ఇప్పటివరకు కులగణన లో జరగనే లేదంటే పాలకులకు బీసీలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు 10 సంవత్సరాలకు ఒకసారి బీసీల లెక్కలు తేల్చాల్సిన ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం బాధ్యతారహిత నిదర్శనం అన్నారు చెట్లకు, పుట్టలకు, సింహాలకు, పులులకు లెక్కలు ఉన్నాయి గాని బీసీల లెక్కలు మాత్రం ప్రభుత్వాల దగ్గర లేకపోవడం అన్యాయమన్నారు అభివృద్ధి సామాజిక న్యాయం రాజ్యాధికార దిశగా భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# 1న మే డే జయప్రదం చేయండి సిఐటియు పిలుపు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, కార్మిక వాడలో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాల రాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు.

# సామాజిక సేవ స్ఫూర్తిని పెంపొందించడమే ఎన్.ఎస్.ఎస్. లక్ష్యం

## వైవీయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.కె.శ్రీనివాస రావు




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్వంలో విశ్వ విద్యాలయం హాస్టల్ సముదాయంలోని ముళ్ళు మొక్కలను తొలగించారు. "స్వచ్ఛత హి సేవ కార్యక్రమంగా భాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. అందరూ కలసి ప్లాస్టిక్ కవర్స్, వేస్ట్ వాటర్ బాటిళ్లను సేకరించి కాల్సి వేశారు. చెట్లకు పాదులు తీసి నీళ్లు పట్టారు. ఈ కార్యక్రమం లో వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులకు నిరసనగా పాత్రికేయులు కొవ్వొత్తుల ప్రదర్శన



**పొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరాములపేటలోని ప్రెస్ క్లబ్ వద్ద శనివారం ప్రొద్దుటూరు పాత్రికేయులు జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడులకు నిరసనగా కొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ అమాయకులైన ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని, జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వివరించారు. అదేవిధంగా ప్రశాంతంగా ఉన్న జమ్ముకశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టించి తద్వారా భారత దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే దురుద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అమాయకులైన ప్రజలను ఉగ్రదాడిలో పొట్టన పెట్టుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఇటువంటి చర్యలను భారత్ గట్టిగా తిప్పికొట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి స్ఫూర్తి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

## మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని రిపబ్లిక్ క్లబ్ లో శనివారం సాయంత్రం టిడిపి మండల అధ్యక్షులు (మార్కెట్ యార్డ్ చైర్మన్) నాగేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి లు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి అభివృద్ధి కి బ్రాండ్‌అన్నారు. జమ్మలమడుగు లో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డీ చేస్తున్న అభివృద్ధి పై రామసుబ్బారెడ్డి విమర్శలు చేయడం కాదు అభివృద్ధి కోసం సహకరించండన్నారు.ఆది నారాయణ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు రామ సుబ్బారెడ్డికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న కదరమ్మ అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి స్టూడెంట్ బ్లడ్ గ్రూప్ సభ్యుడు అయినటువంటి ఆనంద్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు బి పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ,పట్టణ నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ మహి ళలకు గ్లామ్ అండ్ గ్లో బ్యూటీ ట్రైనింగ్ అకాడమీ వారి ఆద్వ ర్యంలో బ్యూటీషన్ కోర్సు నందు 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ కల్పించ బడుతుం దని ఆ అకాడమీ మేనేజర్ ఆధ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు .30 రోజుల బ్యూటీ షియన్ కోర్సు కు విద్యార్హత 5 తరగతి పాసై ఉండాలని అన్నా రు.ఆసక్తి గల వారు శిక్షణ ఇచ్చే కేంద్రం బ్యూటీ షియన్ అకాడమీ, ఎస్ బి ఐ బ్యాంక్ పైన కో ఆపరేటివ్ కాలనీ కడప. నందు తమ పేర్లను ముం దుగా నమోదు చేసుకో వాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం: 9573606770- 6300798090 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పెహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో..హై అలెర్ట్

(మొదటి పేజీ తరువాయి)

మరియు జిల్లా సరిహద్దుల్లో ఆయా పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే చెకింగులు చేశారు. జిల్లా అంతటా ఏక కాలంలో తనిఖీలు కొనసాగించారు. బస్సులు, రైళ్లల్లో మరియు పార్శిల్ సర్వీస్ కార్యాలయాలలో చెకింగులు నిర్వహించారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

## క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి. జనసేన మండల ఇన్చార్జ్ లక్కీ రామ్




కమలాపురం మేజర్ న్యూస్ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని జనసేన కమలాపురం మండల ఇన్చార్జి లక్కీ రామ్ తెలిపారు శనివారం సాయంత్రం ఉప ముఖ్య మంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోడ్లు కూడలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని వారు తెలియజేశారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని వారు ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన, తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని వారు విరుచుకుబడ్డారు. మానవత్వం ఉన్న వారె వరు ఇలాంటి చర్యలు చేపట్టరని ఇలాంటి ఉగ్రముఖలను తప్పకుండా తుది ముట్టించాలని ప్రభుత్వాన్ని – డిమాండ్ చేశారు. బారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించాలన్నారు ఇప్పటికైనా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌస్ లాజ్యం. మురళీకృష్ణ. గంగాధర్. జై ప్రసాద్. అసిఫ్. రఘునాథ్ రెడ్డి. రవి వర్మ. బాలయ్య. సూరి. మారుతి. రాజశేఖర్. హరి. ప్రతాపురెడ్డి. వేణు. తేజ. కుమార్ రెడ్డి. భరత్. రమేష్.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఫలం మామిడి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మామిడి పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది చర్మం, కంటి ఆరోగ్యానికి సహాయపడు తుంది.

**మామిడి పండు ఉపయోగాలు:**

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: మామిడి పండులో విటమిన్ సి, విటమిన్ ఏ, మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు శరీరంలో ఇన్ఫెక్షన్లను నివారించడానికి సహాయపడతాయి.

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:**

మామిడి పండులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది మరియు మలబద్ధకాన్ని నివారి స్తుంది.

**చర్మం, కంటి ఆరోగ్యానికి సహాయపడు తుంది:**

మామిడి పండులో విటమిన్ ఏ, విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మం మరియు కంటి ఆరోగ్యానికి సహాయపడతాయి.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

మామిడి పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**రక్తపోటును నియంత్రిస్తుంది:**

మామిడి పండులో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**గుండె జబ్బులను నివారిస్తుంది:**

మామిడి పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి.

**మధుమేహాన్ని నియంత్రిస్తుంది:**

మామిడి పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి.

**కడుపు నిండిన భావనను కలిగిస్తుంది:**

మామిడి పండులో ఫైబర్ ఉంటుంది, ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది ఎక్కువసేపు కడుపు నిండినట్టు అనిపిస్తుంది.

**మామిడి పండును ఎలా ఉపయోగించాలి?**

మామిడి పండును ముక్కలుగా చేసి తినవచ్చు. మామిడి పండును జ్యూస్, షేక్, ఐస్ క్రీమ్, లేదా మరెన్నో వంటకాలలో ఉపయోగించవచ్చు. మామిడి పండును చట్నీ, పచ్చడి, ఊరగాయ మొదలైన వంటకాలలో కూడా ఉపయోగించవచ్చు.

**జాగ్రత్తలు:** మామిడి పండును అధికంగా తింటే జీర్ణశోషణం సమస్యలు రావచ్చు. మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగకూడదు. మామిడి పండును తినడం వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంది, కాబట్టి అలెర్జీ ఉన్నవారు మామిడి పండును తినకుండా ఉండాలి.

# గీతా మందిరంలో భాగవత ప్రవచనము



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని గీతా మందిరంలో శనివారం భాగవత ప్రవచనము రివేముల మండలం వి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అయినటువంటి కొప్పాల గంగరాజు ఆధ్వర్యంలో ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కాళీయ మర్దనం అనేటువంటి మహత్తర ఘట్టాన్ని గురించి వ్యాఖ్యానం చేశారు.కాలింది మడుగు నుండి కాళీయుడు అనే విష సర్పాన్ని వెడలగొట్టి కాలింది జలాలను శుద్ధి చేసి సర్వజీవులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రవాచకులు గంగరాజు ని శాలువాతో సన్మానిస్తున్న లయోలా డిగ్రీ కాలేజ్ భౌతిక శాస్త్ర రిటైర్డ్ అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, భాగవత భక్తులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

# ఓ మంచి ఆలోచన.. విద్యార్థుల భవిష్యత్తుకు నిచ్చెన



పులివెందుల మేజర్ న్యూస్ ఓ మంచి ఆలోచన విద్యార్థుల భవిష్యత్తుకు నిచ్చెన వేసింది.. పైసా ఖర్చు లేకుండా పై చదువులు వెళ్లేందుకు మార్గం చూపింది.. అంతేకాదు తల్లిదండ్రులకు కూడా ఊరట నిచ్చింది.. వందలాదిమంది విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలిచింది.. సంవత్సరము కాదు రెండేళ్లు కూడా కాదు దశాబ్దాల పాటు పేద విద్యార్థులకు బాసటగా నిలిచింది.. ఇదే ఉచిత కోచింగ్ సెంటర్ విశిష్ట లక్షణం.. ఈ కోచింగ్ సెంటర్ పూర్వాపరాల వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల మండలం కామసముద్రం గ్రామానికి చెందిన మొమ్మెల రాజు ఒక చిరు ఉద్యోగి. ఉద్యోగ రీత్యా పులివెందులలో నివాసం ఉంటున్న రాజు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అను సంస్థను స్థాపించి సామాజిక సేవలపై దృష్టి సాధించారు. ఈ సంస్థకు ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం తోడు కావడంతో తాను అనుకున్న ఆశయం బలపడింది. విద్యా వ్యవస్థలో మార్పులు చేసి సాంకేతిక విద్య వైపు ప్రభుత్వాలు అడుగులు వేశాయి.. వైద్య విద్యారంగం తో పాటు ఇంజనీరింగ్ విద్యపై కూడా ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాయి. పదో తరగతి పదోతరగతి పాసైన విద్యార్థులకు కూడా సాంకేతిక విద్యను ప్రభుత్వాలు అందుబాటులోకి తీసుకువచ్చాయి.. పట్టణాలతో పాటు గ్రామీణ స్థాయి విద్యార్థులు కూడా సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు పచ్చ జెండా ఊపాయి. దీంతో ఎక్కువ శాతం మంది విద్యార్థులు అటు వైద్యరంగం ఇటు సాంకేతిక రంగం వైపు మక్కువ చూపారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వైద్యరంగం లేదా సాంకేతిక రంగం వైపు వెళ్లాలంటే ప్రవేశ పరీక్షలో తప్పనిసరిగా ర్యాంకు సాధించాల్సి ఉంది. ర్యాంకు సాధించాలంటే శిక్షణ ఎంతో అవసరం. వేలకు వేలు ఖర్చుపెట్టి శిక్షణ పొందాలంటే అందరికీ సాధ్యం కాదు. ఈ పరిణామ క్రమంలో రాజు ఆలోచనకు వచ్చాడు. పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇప్పిస్తే వారి భవిష్యత్తు బాగుపడుతుందని తన ఆలోచనకు పదును పెట్టాడు. ఈ నేపథ్యంలో 2010 సంవత్సరంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారి ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఒక ఉపాధ్యాయుడి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ సెంటర్లో 25 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలి దశలోనే మంచి ఫలితాలు సాధించడం, ఉపాధ్యాయ బృందం సహాయ సహకారాలు లభించడంతో కోచింగ్ సెంటర్ ను మరింత విస్తరింపజేశారు. నాటి నుండి నేటి వరకు కోచింగ్ సెంటర్ ద్వారా ఎంతోమంది విద్యార్థులు ప్రయోజకులయ్యారు. మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలో అలవోకగా సీట్లు సాధించారు. నాటి నుండి నేటి వరకు ఈ విజయపరంపరులు కొనసాగుతూనే వస్తున్నాయి. ఏడాది కూడా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ కోచింగ్ సెంటర్లో 170 మంది విద్యార్థులు ఉన్నట్లు సేవా సమితి అధ్యక్షులు రాజు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులను కూడా ఉత్తమ ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నదే నా సంకల్పం అన్నారు. వేసవి సెలవులు రాగానే చాలామంది ఉపాధ్యాయులు విహారయాత్రలకు వెళ్లడం జరుగుతుందన్నారు. కానీ ఇక్కడ పులివెందులలో మాత్రం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం అవన్నీ పక్కన పెట్టి విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా తమకు అన్ని విధాలా సహకరించడం సంతోషంగా ఉందన్నారు. వారి విశిష్ట సేవలు ఆజన్మాంతం గుర్తుపెట్టుకుంటానని, వీరి సహాయంతో భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉచిత విద్య ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, వెంకటనారాయణ, రామక్రిష్ణయ్య, సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,శ్రీదేవి, శేష మహేశ్వరమ్మ, శైలజ,వీర భాస్కర్, శివ గంగాధర్ రెడ్డి,నాగార్జున రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి తదితరులు మొత్తం 39 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.






# అన్నదానం పట్ల స్పందన అనూహ్యం

## చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అన్నదానం పట్ల స్పందన అనూహ్యమని టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద శనివారం అన్న దానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత మూడేళ్లుగా ప్రతి శనివారం మైదుకూరు రోడ్డు లో, కొర్రపాడు రోడ్డులో ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేయడం ఆనందకరమన్నారు. ఈ కార్య క్రమాన్ని యధావిధిగా కొనసాగించ డానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడికి క్రొత్త బిల్డింగ్ మంజూరు చేయాలి



కలసపాడు మేజర్ న్యూస్. కలస పాడు మండలంలోని బలిజపల్లి గ్రామంలో అంగనవాడి కేంద్రం 2007లో ప్రారంభిం చినప్పటి నుండి ఇంతవరకు చిన్నారులకు సరైన వసతి లేక వర్షం వచ్చినప్పుడు, ఎండ వచ్చినప్పుడు కష్టాలకు గురవుతున్నారని, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు తెలిపారు. ఈ కేంద్రంలో గర్భిణి బాలింతలు 6 మంది ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 30 మంది ఉన్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఇంత శాతం ఉన్న అంగన్వాడి పిల్లలకు కేంద్రం తప్పనిసరిగా అవసరమని ఎన్నోసార్లు రాజకీయ నాయకులకు అధికారు లకు తెలియజేసిన కూడా పట్టించుకోవడం లేదు అన్నారు. ఇప్పుడైనా రాజకీయ ప్రతి నిధులు ప్రభుత్వ అధికారులు కలిసి అంగ న్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూడాలని వారన్నారు.

# వైస్సార్సీపీ ప్రచార విభాగం

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిసార్ బాషా

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

వేంపల్లె, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన నిసార్ బాషా నియమితులయ్యారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను కేంద్ర కార్యాలయం శుక్రవారం అందజేసింది. ఈ మేరకు శనివారం మీడియాకు ఒక ప్రకటన విడు దల చేసింది. దీంతో నిసార్ బాషాకు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అవకాశం కల్పించిన మాజీ సిఎం, పార్టీ అధినేత వైఎస్ జగ న్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలి పారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులుకు కృతజ్ఞత



తెలుపుతూ, ముఖ్యంగా తన రాజకీయ గురువు అయిన జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవి కుమార్ రెడ్డి కీ ప్రత్యేక కృతజ్ఞతలు వెల్లడించారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# పదిలో 581 మార్కులు సాధించిన రాజేష్



కలసపాడు మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడు దల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో భాగంగా, బలేజీ పల్లె బలజపల్లె గ్రామానికి చెందిన కె. పాండు, కె.రంగమ్మ కుమారుడు రాజేష్‌కు 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి గ్రామంలో అందరితో ఆదరాభిమానాలను పొం దాడు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విజయ వాడలో చదివి ఎంసెట్ రాసి, సాఫ్ట్వేర్ ఉద్యోగం చేయాలనే కోరిక ఉందని చెప్పాడు. అనంతరం గ్రామస్తులు అభినందించారు.

# హనుమ జయంతి ఉత్సవాల కరపత్రాలు విడుదల



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి పట్టణంలో హనుమ జయంతి ఉత్స వాల కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమం అట్ట హాసంగా జరిగింది. పట్టణంలోని స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలొ హనుమ జయంతి ఉత్సవాలకు సంబంధించిన కర పత్రాలను వేంపల్లి సిఐ నరసింహులు విడుదల చేశారు. మే 20 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహి స్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, హిం దూ బంధువులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు హిందూ బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# ఆర్మీ ఉద్యోగి అనుమానస్పద స్థితిలో మృతి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని నారాయణ పాఠశాల సమీపంలో దేవి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి 55 సంవత్సరాలు అనుమాన పద్ధతిలో శనివారంమృతి చెందాడు. విజయ భాస్కర్ రెడ్డికి భార్య పద్మావతి, కుమారుడు కార్తీక్ రెడ్డి, కుమార్తె దీపక్ రెడ్డిలు ఉన్నారు. ఇటీవల కాలంలో విజయభాస్కర్ రెడ్డికి పద్మావతికి కుటుంబ సమస్యల వల్ల ఇరువురు కూడా వేరువేరుగా నివాస ఉంటున్నారు. భార్య పద్మావతి కుమారుడు కార్తీక్ రెడ్డితో కలిసి ముద్దనూరురోడ్డులో నివాసం ఉంటున్నారు. ఈ నైవేద్యంలో విజయ భాస్కర్ రెడ్డికి బీపీ షుగర్ ఎక్కువగా ఉండడంవల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తాయి దీనికి తోడు ఫ్యామిలీ సమస్యలు ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి సమయంలో విజయభాస్కర్ రెడ్డి మంచం పై పడి మృతి చెంది ఉన్నాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ నారాయణ సంఘటన స్థలానికి చేరుకొని విజయ భాస్కర్ రెడ్డి మృతికి గల కారణా లను పరిసర ప్రాంతాలలో అడిగి తెలుసుకున్నారు. విజయభాస్కర్ రెడ్డి ఆరోగ్యం సరిగా లేక మృతి చెందాడ లేక ఎవరైనా హత్య చేశారా? అనే కోణంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరా వతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగాలలో స్థానిక, స్థానికేతర కు సంబంధించి రాష్ట్రాన్ని నాల్గు జోన్లుగా విభజించారు. పాత జిల్లాల వారీగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం 1వ జోన్‌లో, తూర్పు గోదా వరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు 2వజోన్‌లో, గుంటూర్, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు 3వ జోన్ లో, కడప, కర్నూల్, చిత్తూర్, అనంతపురం జిల్లాలు 4 వ జోన్ పరిధిలోకి వస్తాయి. రాజధాని అమరావతి 3వ జోన్ పరిధిలోకి వస్తుంది. రాజధాని ప్రాంతం లో విద్యా, ఉద్యోగ అవకాశాలు మిగతా ప్రాంతాల కంటే ఎక్కువగా ఉంటాయి. రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించినది. అక్కడ అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు లభించాలంటే రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 1975 నాటి ప్రెసిడెన్సియల్ ఆర్డర్ ద్వారా రాజధాని హైదరాబాద్ లో సచివాలయం, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లు, రాష్ట్ర స్థాయి కార్యాలయాలన్నిటిని ఫ్రీ జోన్‌గా ప్రకటించడం జరిగింది. అదేవిధంగా నవ్యాంధ్ర ప్రదేశ్ లో రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి శంఖు స్థాపనతో పాటు నిధులు కూడా ఇవ్వండి. ప్రధాని మోడీ గారు 2015 అక్టోబర్ 22 న ,విజయదశమి నాడు పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి ప్రజా సమక్షం లో ఉద్దండ రాయుని పాలెం వద్ద అమరావతి రాజధానికి శంఖు స్థాపన చేసారు. నిధులు లేని కారణంగా, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగ లేదు. మళ్ళీ 2025 మే 2న రాజధాని అమరావతికి శంఖుస్థాపన చేయబోతు న్నారు. ఈ సారైనా రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయాలి. శంఖు స్థాపన సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖంద్ తరహా ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం, దుగరాజపట్నం ఓడ రేవు తదితర అంశాలపై సానుకూల ప్రకటన చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# 1న మే డే జయప్రదం చేయండి : సిఐటియు పిలుపు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐ టియు మైలవరం మండలం కన్వీనింగ్ కమిటీ సభ్యుడు వినయ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం ఓ ప్రకటనలో తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఐ టియు ఆధ్వర్యంలో 36మండలాల్లో మైల వరం, పెద్దముడియం మండలలో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్ట ణాల్లో, కార్మికవాడలో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రం గా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8గంటల పని, 8గంటల విశ్రాంతి, 8 గంటల కార్య క్రమాలకు విభజించారని గుర్తుచేశారు. ఈ హ క్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మే 20న లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగాసమ్మెను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధిం చుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా యని విమర్శించారు.



## ఉపాధి పనులు పరిశీలించిన సర్పంచ్, ఎంపీడీవో

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో శని వారం నాడు ఉదయం చెర్లోపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ గంగిరెడ్డి పర్యవేక్షణలో మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి, టి.ఎ, వెంకటేశ్వరమ్మ చెర్లోపల్లి సర్పంచ్ ఎస్ .పి.జి..ఆర్ ఉపాధి పనుల ను పరిశీలించి, నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్స్ అందు తున్నాయా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు.


# ఫుట్ పాత్ పై పెరిగిన వ్యాపారాలు- ట్రాఫిక్ తో ప్రజల ఇబ్బందులు





జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు పట్టణం లోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం ఎక్కువ అయింది. వివరాలు లోకి వెళితే రోడ్డుకు ఇరువైపులా ప్రజలు నడవడానికి ఉపయోగకరంగా కాలువలపై నిర్మించిన ఫుట్ పాత్ ను వ్యాపారస్తులు అడ్డగోలుగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.ఇలా ఉంటే ఫుట్ పాత్ ఎదురుగా ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలు,కార్లు పార్కింగ్ చేస్తున్నారు.అంతేకాక ఉదయం 5గంటల సమయం నుండి 9గంటల వరకు మరియు రాత్రి 8గంటల నుండి 11గంటల వరకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పాత బస్టాండు సెంటర్లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో రోడ్డుకు అడ్డంగా నిలప డం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు అవుతున్నాయి.ఈవిధంగా ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలలో దూర ప్రాంతాలకు ట్రాన్స్పోర్ట్ నిమిత్తం లగేజీ పంపటానికి తెచ్చిన ఘట్టాలు రోడ్డుపైనే ఉంచి బస్సులో ఎక్కించే సమయంలో కూడా ఈ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది.దీనివల్ల సగానికి సగం రహదారి పార్కింగ్ లకే వెళ్ళిపోతుంది. వస్తున్నటువంటి ఆర్టీసీ బస్సులు రహదారి మధ్య నిలవడంతో అటు ఇటుగా వస్తున్నా వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇంత విచ్చల విడిగా పట్టణంలోని సెంటర్లో ట్రాఫిక్ అడ్డగోలుగా ఉన్న మున్సిపాలిటీ అధికారులు కానీ,ఇటు పోలీసు సిబ్బంది గానీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.రోజుకు ఈ ట్రాఫిక్ అంతరాయం వల్ల మూడు నాలుగు చిన్నపాటి యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి. ఒకపక్క మండు టెండలు మరోపక్క ట్రాఫిక్ ఇబ్బందులు ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని పాత బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా మరియు ఫుట్ పాత్ పై వెలసిన వ్యాపారాలను తీసివేసి ట్రాఫిక్ అంతరాయాన్ని నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన రితేష్ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: శని వారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేతుల మీదుగా పలు వురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు, కలసపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన దాసరి కాంతమ్మ కు 44241 రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు కలసపాడు తెదేపా ఉప మండల అధ్యక్షుడు పట్టాభి రెడ్డి ఎగువసగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి రాచెరువు నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి లింగారెడ్డి పల్లె యువ నాయకుడు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి మామిళ్లపల్లె తెదేపా నాయకుడు మన్యం మల్లికార్జున రెడ్డి రితీష్ కుమార్ రెడ్డి పిఎ మన్యం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అనాధ పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన న్యాయవాది పత్తి నాగేంద్ర



బద్వేల్ మేజర్ న్యూస్ విపత్తు కారణాలవల్ల ప్రమాదాలలో తల్లిదండ్రుల సైతం కోల్పోయి బిడ్డలకు తమ జన్మదిన వేడుకలను జరుపుకోవాలని దృఢ సంకల్పముతో బద్వేల్ పట్టణంలోని శాలోమ్ అనాధ ఆశ్రమాన్ని ఆశ్రయించి పలువురు అనాధ పిల్లల సమక్షంలో మా జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రముఖ వస్త్రాయి వ్యాపారి విష్ణుప్రియ టెక్స్టోరియం అధినేత న్యాయవాది పత్తి నాగేంద్ర ప్రసాద్ పత్తి హేమలత జన్మదినోత్సవం పురస్కరించు కొని శనివారం మధ్యాహ్నం ఆశ్రమంలో నిరుపేదలైనఅనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం పూర్వజన్మ సుక్రుత మని వారు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన పలువురు అనాధ పిల్లలకు తమ వంతు సహాయంగాబట్టలు తినబండా రాలను వారికి అందజేశామన్నారు., అనాధలుగా ఉన్నటువంటి పలు వురు అనాధ పిల్లలు కొత్త బట్టలు ఇవ్వడంతో పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకులు కట్ చేసి పిల్లల ఆందోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నా రు. అనంతరం ఆశ్రమంలోని పలువురికి అన్నదాన విసరాల కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు అనాధ పిల్లల మధ్య ప్రముఖ న్యాయవాది వారి కుటుంబం జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి వారి వేడుకలను అనాధ వృద్ధుల నడుమ వేడుకలు నిర్వహించు కోవా లని ఆయన విన్నవించారు అనంతరం ఆశ్రమంలోని అన్నదాన వివరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన విస్తరణ కార్యక్రమంలో న్యాయవాది కథ నాగేంద్ర వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 29వ తేదిన ఉద్యానశాఖ రైతులకు అవగాహన

## మైదుకూరు హెచ్ ఓ రామకృష్ణ



దువ్వూరు, మేజర్ న్యూస్ : జిల్లాలోని రైతులకు ఉద్యానవన పంటలపై సమ్మేళనం" కార్యక్రమాన్నీ మాధవి కన్వెన్షన్ సెంటర్, రాయచోటి రోడ్డు, కడప నందు ఏర్పా టు చేయనున్నట్లు మైదుకూరు ఉద్యానశాఖ అధికారి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్యాన రంగంలోని వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఉద్దేశించ బడింది, ఇందులో ఉద్యాన రైతులు, ఉద్యాన శాస్త్రవేత్తలు, విత్తన ఉత్పత్తిదారులు, ఎరువుల సరఫరాదారులు, విధాన నిర్ణేతలు మరియు ఇతర సంబంధిత నిపుణులు పాల్గొంటారు. ఈ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఉద్యాన రంగంలో ఎదుర్కొం టున్న తాజా సవాళ్లు అవకాశాల గురించి చర్చించడమే కాకుండా, ఈ రంగంలో స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించ డానికి వినూత్న సాంకేతి కతలు, ఉత్తమ పద్ధతులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైన సెషన్లు ఉంటాయి, వీటిలో నిపుణులచే ప్రసంగాలు, చర్చా వేదికలు విజయ వంతమైన ఉద్యాన పద్ధతుల ప్రదర్శ నలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ జ్ఞానాన్ని అనుభవాలను పంచుకోవడానికి ఒకరి కొకరు సంబంధాలు ఏర్పరచుకోవడా నికి ఇది ఒక ప్రత్యేకమైన అవకాశం. కడప చుట్టుపక్కల ప్రాంతా ల్లోని ఉద్యాన రైతులు ఈ రంగంలో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని ఆహ్వానిస్తు న్నాము. ఇది మీ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి మరియు ఉద్యాన రంగం భవిష్యత్తును రూపొందించడంలో సహాయ పడుతుంది. ఆసక్తిగల రైతులు 29వ తేదీ ఉదయం 9 గంటలలోపు మాధవి కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రామకృష్ణ తెలిపారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరడమైనది.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన రితేష్ రెడ్డి

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేతుల మీదుగా పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్య క్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బిజీవేముల రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడులు చేయడం దుర్మార్గం



వేంపల్లె, మేజర్ న్యూస్: జమ్మూ - కాశ్మీర్ లోని పహల్ గామ్ లో పర్యటకులపై ఉగ్రవాదులు దాడులు చేయడం దుర్మార్గమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన ఏపీకి చెందిన చంద్రమౌళి, మధుసూదన్ లకు నివాళులర్పించారు. జమ్మూ కాశ్మీర్ లోని అందాలను చూసేందుకు వెళ్లిన అమాయక ప్రజలపైన ఉగ్రవాదులు దాడి చేయడం శోచనీయం అన్నారు. పర్యాటకులపై దాడి చేసిన మతోన్మాదులను వెతికి పట్టుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండువేల మంది ప్రజలు ఉన్న ప్రాంతంలో కనీసం 50 మంది రక్షణ బలగాలు లేకపోవడం అనేది కేంద్ర భద్రత నిర్లక్ష్యమే కారణమని చెప్పారు. కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ నిర్లక్ష్య కారణంగానే పర్యాటకులపై కాశ్మీర్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగానే ఉగ్ర దాడులు జరిగాయని కాబట్టి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోవిడ్ నుండి ఇప్పటి వరకు1,80,000 సైనికులు కొరత ఉంటే ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ముందు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న దాడులపై కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా ఆయన డిమాండ్ చేశారు.

# దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై ఎల్. తిమోతి పిలుపు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తిమోతి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలోని అన్ని గ్రామాల యందు వేసవి కాలం అయినందున దొంగతనాలు జరగకుండా మీ విలువైన వస్తువులు బంగారు వెండి నగదు జాగ్రత్తగా పెట్టుకోమని గ్రామ గ్రామాన మైక్ అనౌన్స్మెంట్ చేయించడం జరిగింది. ప్రతి గ్రామంలో కుడా కొత్తవారు ఎవరైనా వస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలియ జేశారు. ఎలాంటి క్రొత్త వ్యక్తులు గ్రామాల్లో తిరిగినా వారి పూర్తి సమాచారం తెలుసుకొని అనుమానం వస్తె వెంటనే పోలీస్ స్టేషన్ కు



సమాచారం అందించ గలరని ప్రజలకు ఆటో రిక్షాలో మైకు ద్వారా గ్రామీణ ప్రజలను చైతన్య పరచడం జరిగిందని వారు వివారించారు ఈ కార్యక్రమంలో పోలీసు సెట్టెం శీను పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉగ్రవాదం మతోన్మాదాలను అరికట్టాలి

## ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద మారణ హోమానికి నిరసనగా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్టేట్ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో పెద్ద ఎత్తున దేశ సమైక్యతను కాపాడుతామని ముస్లిం హిందూ క్రైస్తవులు భాయి భాయి అని ఉగ్రవాదాన్ని అరికట్టాలని దేశ సమైక్యతను కాపాడాలని ఉగ్రవాదులను అణిచివేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ప్రజా ఐక్యవేదిక నాయకుడు డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి మాట్లాడుతూ కడప నగరంలో పెద్ద ఎత్తున కులాలు మతాలకు అతీతంగా పాల్గొనడం ప్రజల్లో మతసామరశ్యానికి ప్రతిరూపం అన్నారు. ర్యాలీ అనంతరం ఐక్యవేదిక నాయకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి గుజ్జుల ఈశ్వరయ్య చంద్రశేఖర్ రవిశంకర్ రెడ్డి బాబు భాయ్ జోగిరామిరెడ్డి ముక్తిర్ అహ్మదు రమణ మాట్లాడుతూ దేశంలో ప్రచారం జరుగుతోంది కులాల కొంతమంది స్వార్థపరులు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారతదేశంలో ముక్కలుగా చేయటానికి ఉగ్రవాదులు ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడడంలో తగినంత భద్రత లేకపోవడం అనేది వారికి అవకాశంగా లభించిందన్నారు. ఉగ్రవాదానికి కులం మతం ప్రాంతం ఉండదని మతోన్మాదాని కి కూడా అలాగే కులం మతం ప్రాంతం ఉండదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో నిలిచివేయాలని వారంతా డిమాండ్ చేశారు. గవర్నమెంట్ ని ఈ ఉగ్రవాదం వెనక ఎవరి పాత్ర ఉందో సమగ్ర రిపోర్టు తెప్పించుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాద దాడి వెనుక అనేక రకాల అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. శాఖ హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో తెలిపారు. ఈ ఉగ్రవాద కాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారంతా డిమాండ్ చేశారు. ర్యాలీలో పాల్గొని హిందూ ముస్లిం క్రైస్తవుల మతాలకు ఎలాంటి సంబంధం లేకపోయినా కొంతమంది స్వార్థపరులు హిందూ ముస్లిం క్రైస్తవుల ఐక్యత దెబ్బతీయటానికి ఇలాంటి సంఘటనలు వాడుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## వాహన పత్రాలు తప్పనిసరి కలిగి ఉండాలి

## వేంపల్లె సీఐ టి.నరసింహులు



వేంపల్లె, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రోడ్డు బధ్రతా నియమాలు పాటించాలని వేంపల్లె సిఐ టి.నరసింహులు సూచించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ పార్కింగ్, సరైన పత్రాలు, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బధ్రతా నియమాలు పాటించడం సురక్షితం, మీపై ఆధార పడ్డ కుటుంబానికి ఎంతో క్షేమకరం అన్నారు. బాధ్యత రాహిత్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. దీంతో వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయవద్దని, నిభందనలు అతిక్రమిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిలో టూరిస్టులు మరణించడం అత్యంత బాధాకరం

## మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతి

## కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల అధ్యక్షుడు

పులివెందుల మేజర్ న్యూస్ జమ్ము కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూఈ ఉగ్రదాడిలో మరణిం చిన మృతుల కుటుంబాలకు హృదయ పూర్వక సానుభూతిని తెలియ జేస్తున్నా అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుని కోరుకుం టున్నానని ఆయన అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన టూరిస్టుల మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని



కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ హస్తము ఉన్నట్టు తెలుస్తుందని ఆయన అన్నారు.

# చోరీ కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

## 20 తులాల బంగారం, 248 గ్రాముల వెండి, ద్విచక్ర వాహనాలు, ఒక టీవీ స్వాధీనం

## వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ జిల్లాలో దాదాపు చోరీలకు పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్టు చేసి,వారి వద్ద నుంచి 20 తులాల బంగారం, 248 గ్రాముల వెండితో పాటు ఒక టీవీ,రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డి. ఎస్. పి మురళి నాయక్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మురళి నాయక్ వివరాలను వెల్లడించారు. సీఐ చాంద్ భాషా,రూరల్ సీఐ వెంకటరమణ లు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పులివెందుల



ఉలిమెళ్ళ రింగ్ రోడ్ నుంచి వేంపల్లి కు రెండు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న పులివెందులకు చెందిన వల్లెపు నవీన్, వేంపల్లి మండలం నంది పల్లె గ్రామానికి చెందిన కత్తులూరు గణేష్ , లింగాల మండలం, దొడ్ల వాగు గ్రామానికి చెందిన మంజుల గంగాధర్, పులివెందుల నగిరిగుట్ట కు చెందిన కొమ్మెర రాజశేఖర్ , తొండూరు మండలం వేముల గ్రామం నికి చెందిన వల్లెపు గంగాధర్, వేముల మండలం వేముల గ్రామానికి చెందిన వల్లెపు వెంకటచంద్ర మహేష్ లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో జిల్లాలోని 12 చోట్ల దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు . వీరి వద్ద నుంచి సుమారు 23 లక్షలు విలువ చేసే 20 తులాల బంగారు, 248 గ్రాముల వెండి ఆభరణము లతో పాటు రెండు మోటార్ సైకిల్ , ఒక టీవీని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. దొంగలను పట్టుకున్న కృషిచేసిన హెడ్ కానిస్టేబుల్‌లు వేణుగోపాల్ రెడ్డి, నూర్ భాషా, కానిస్టేబుల్ రామ్ రమేష్, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందని, ఈ సిబ్బందికి రివార్డ్ మనీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.